# అది ఆదర్శం ఇది ఇలా!

— రాధాయి

పద్మనాభం పదిసార్లు వద్దనుకొన్నా ఆలోచించకుండా వుండలేకపోయాడు ఆ విషయంగూర్చి. అందులో ఆరోజు ముగ్గురు మిత్రులతో జరిగిన సంభాషణలుకూడ ఆ విషయం గూర్చే. అందులో యిద్దరు మేరీడ్ అయినా మూడోవాడు వాళ్ళకంటే రెండాకులు ఎక్కువే చదివ నన్న జ్ఞానంతో మాట్లాడాడు. అన్ మారీడ్ అయినా దాంతో పద్మనాభంలో అణగారిన కోరికలు కుతూహలాన్ని రేకెత్తించాయి వీడడగడం వాళ్ళు ఉదాహరణలతో జవాబులు చెప్పడం—యిలా దాదాపు పోటీగా ఓ గంటవరకు సాగిపోయాయి. చాల వరకూ ఆరోజు ఆవిషయం గూర్చే చర్చ అనుకోవచ్చు పద్మనాభానికే బోరుకొట్టిందేమో టాపిక్ మరో ధాంట్లోకి మార్చి వాళ్ళ మూడ్స్ కొంత పోగొట్టాడనే చెప్పాలి. రాత్రి చాల లేటుగా నిద్రపోయాడుట. అసలు నిద్రపోయాడాఅన్నది నాకనుమానం. రాత్రంతా ఆలోచనలేట. తెగ్రతెంపు దామనుకొన్నా తెగకుండా గొలుసులా అల్లుకుపోయాయట— ఆ విషయంలో 'ఎందుకంతలా ఆలోచించడం' అంటే వచ్చాయి కాబట్టి అంటాడు బాగుంది మరి రాకపోతే ఎలా ఆలోచిస్తాడు.

అవును, యింతకీ ఆ విషయం ఏమిటో చెప్పనే లేదుకదూ! అదే కళత్రంగూర్చి, కళత్రం గూర్చి కల్లోనైనా ఆలోచించని పద్మనాభం ఆరోజు అంతలా నిద్రనికూడ దూరంగా వుంచి ఎందుకంతలా ఆలోచించాడా? అనిఅనుకోకుండా వుండలేకపోయాను. మళ్ళీ నాకే అనిపించింది. వాడా వయసులో కళత్ర గూర్చి కాకపోతే కాషాయ వస్త్రాల గురించా ఆలోచించేది. ఇంక వాడి ఆలోచనలు ఏ పరిధిలో ఎలా సాగిపోయాయన్నది వాడినోటిద్వారా విని, వాడుచేసే హావభావాలను చూస్తేనే తప్ప, చెప్పినా లాభంలేదు. అయినా వ్రాయక తప్పదుగా. పద్మనాభానికి కాబోయే భార్యామణి ఆకర్షణీయుంగా, ముఖంలో తేజస్సుకలిగి చంద్రబింబంలా వెలుగుతూ, దానిమ్మగింజల్లాంటి పలువరుసలతో కొనదేరిన ముక్కుతో, చీకటినంతా తన కాటుకలోనే దాచివేసిందా అనిపించే కాటుకకళ్ళతో, నవ్వితే సొట్టలు పడేబుగ్గలతో, నల్లత్రాచులాంటి వేణిని కలిగిచూడగానే బాపూ వేసిన లేక గీచిన బొమ్మా అనిపించేటంత లావుండాలిట, ఇవన్నీ చెప్తూంటే నాకే నవ్వొచ్చింది. భార్యా రూపవతీ శత్రువే! అన్నారురా పెద్దలు, యిలాంటి కోరికలు మంచివి కావు. నీకెలా వ్రాసి పెట్టుంటే అలాగే జరుగుతుంది. అని అందామని నోటివరకువచ్చిన మాటల్ని వెనక్కి పంపేసాను, వాడ్ని నిరుత్సాహపరచడం ఇష్టంలేక, వాడి కోరికలూ, ఆశలూ ఎంతవరకూ నెరవేరుతాయో చూద్దామని, ఇంక వాడికీ కాబోయే భార్య గుణగణాలు, చదువు సంధ్యలు ఎలావుండాలన్నా డంటే ఆమె తనకంటే ఎక్కువ చదువుకొన్నది కాకూడదుట అలసి మరీ సుద్ద మొద్దావతారంకూడా కాకూడదుట. అధమం మెట్రిక్యులేటో, P. U. C. యో అయివుండి తన పిల్లలకి పాఠాలు చెప్పుకొనే ఓపికుంటే చాలట. 'గ్రాడ్యుయేట్ని చేసుకుంటే యిద్దరూ ఉద్యోగాలు చేసుకోవచ్చుకదురా' అన్నాను. ఆడదాన్ని ఆఫీసులకి పంపే అవివేకి వాణ్ణికాదురా! నా సంపాదనమీద యిద్దరం గెటాన్ అవగలమన్న నమ్మకంవుంది అంటాడు. గ్రాడ్యుయేట్ అయినా ఫరవాలేదుకానీ, ఉద్యోగానికి మాత్రం ససేమిరా ఒప్పుకోను అంటాడు మళ్ళీ. వేరే హాబీలువుంటే మంచిదేట్ట అంటే సాహిత్యాభిలాష, రచనావ్యాసంగం, కుట్టుపనులు మొదలైనవన్న మాట. 'ఓహో! యిలాంటివన్నీవుంటే భార్యని కూర్చోపెట్టి డబ్బు సంపాదించుకోవచ్చు అన్నమాట పత్రికలకి కథలు పంపి' అన్నాను. ఊరుకోలేక, దాంతో వాడు రెచ్చిపోయాడు. "ఒరే ఈ మాట యిలాంటి పిచ్చి కబుర్లతో నాలో లేని స్వార్థాన్ని డబ్బు కోసం వుసికొల్పావంటే ఊరుకొనేదిలేదు,

(10వ పుట నుండి)

అయినా నీతో నాక్కాబోయే భార్యగురించి చెప్పడమేంటి, ఏదో చిన్ననాటి స్నేహితుడవని దాపరికం లేకుండా చెప్తూంటే ఇలా హేళన చేస్తావా! అన్నాడు కొంచెం గండా పూరితంగా, నాకూ ప్రాణం నొచ్చుకొంది ఎందుకన్నానా అని ఫీలయ్యాను. నోరు మూసుకొని వాడు చెప్పే విషయాలు విన్నానుగా 'సారీ' చెప్పుకొని, కొద్ది క్షణాల తరువాత మళ్ళీ వాడు మొదలెట్టాడు. వాడు పెళ్ళిచూపులకి వెళ్ళాడట. అమ్మాయిని వాళ్ళ తల్లిదండ్రులు చూసి వస్తారుట. వాళ్ళకినచ్చితే, అప్పుడు వాడు డైరెక్టుగా అమ్మాయితో కొన్నాళ్ళు తిరిగి ఆమె స్వభావం, ఆమెవాళ్ళ ఆచార వ్యవహారాలు అన్నీ తెలుసుకొని అప్పుడు తనకి నచ్చితేనే పెళ్ళికి ఒప్పుకొంటాడట ఇందులో సగం ఆరోగ్యం మిగతాది అసంభావం, అసహజం అనిపించింది కానీ, వాడలా జరగవలసిన కధని అందంగా ఆశాజనకంగా చిత్రించు కొంటూంటే వాణ్ణి డిజప్పాయింట్ చెయ్యడం యిష్టంలేక పూరుకొన్నాను యిద్దరిని మౌనం అవహించింది కొద్దిసేపు గోడ గడియారం పక్కింట్లోంచి కొట్టిన పన్నెండు గంటలూ వినిపించాయి. ఉలిక్కిపడ్డాను కిటకీలోంచి చీకటి తొంగి చూస్తోంది వెళ్ళిర్ని వెళ్ళగొట్టాలని కాబోలు అర్ధరాత్రి అయిందని తెలుసుకొని రేపు మళ్ళీ ఆఫీసుకి పోవలసిన్న సంగతి గుర్తుచేస్తూ పడుకోమని చెప్పినారూ యేని బయలుదేరాను, దగ్గరలోనే ఉండటంచేత తొందరగానే చేరుకోవచ్చుననే ఉద్దేశ్యంతో, మావీధిలో కడుగు పెట్టగానే 'బొయ్య్'మని అరుపులు మొదలెట్టాయి శునకాలు. కొన్నవుతే శోకాల్ ప్రారంభించాయి. 'ఛీ! ఛీ!' అప్పుడే చచ్చిపోయినట్లు నేను రాగానే ఏమిటీ పాడుశోకాలు అని విసుక్కొన్నాను. అయినా రోజూ చూస్తూండే నన్నే గుర్తుపట్టలేని కుక్కలు శుద్దదండగ అనిపించింది వారి చేతులో ఉండబట్టి కొంత ధైర్యంగా రూమ్‌కి చేరుకొని తలుపు తాళం తీసుకొని తిరిగి తలుపేసుకొనేదాకా శోకాలు మానలేదు. మళ్ళీ ఏమనుకొన్నాయో ఏమో రెస్టు తీసుకొన్నాయి. బ్రతుకుజీవుడా అని నిద్రకుపక్రమించాను, ఆలోచనకి తావివ్వకూడదన్న ఉద్దేశ్యంతో,

★ ★ ★

మర్నాడు పొద్దున్న కొంచెం లేటుగానే లేచాను. నాకు ఆరోజు మధ్యాహ్నం షిఫ్టుగాబట్టి సరిపోయింది. మెల్లిగా వండకొని భోంచేసి వెళ్ళొచ్చుఅనుకొన్నాను. పద్మనాభం పొద్దున్న బ్యాంకుకిపోతూ రోజు ఓసారి పలకరించి పోడం అలవాటు ఇద్దరం ఉద్యోగరీత్యా దాదాపు ఓ ఏడాదినుంచి పరిచయస్తులమై, స్నేహితులమై, అత్యంతసన్నిహితులుగా మారిపోయామనే చెప్పాలి. వాడువచ్చినపుడల్లా, ఆరోజు నాకు ఏమధ్యాహ్నం షిఫ్టోవుందంటే చాలు "మీ టీచరు ఉద్యోగమే నయం, ఎప్పుడుపడితే అప్పుడు వెళ్ళొచ్చు, ఓసారి పొద్దున్న షిఫ్టు-ఇంకోసారి మధ్యాహ్నం షిఫ్టు బోరకొట్టకుండా నూతనత్వం వుంటుంది నూదివుంది, ఎందుకూ పొద్దున్న 10.30 కి పెడితే మళ్ళీ 5-30 వరకూ బ్యాంకులో కటకటాలగదిలో కూర్చుంటాము. ఎప్పుడు టైమవుతుందా అని గడియారం వైపు చూస్తూంటాము పనిలేకపోతే, అదే పనివుంటే ఏకో కాస్త బిజీగావుంటుంది కాబట్టి బోరు కొట్టదు" అంటూ ఓ ఉపన్యాసం మొదలుపెట్టాడు. "నేను నీకే గానా బ్యాంకుఉద్యోగివి, నీకన్నా జీతాలు జిడి గౌరవంమరి ఎవరికుంటుంది! పొద్దున్న లేస్తే రూపాయి నోట్లను చేతుల్లో పెడ్తూ, చేతుల్లోవి తీసుకొంటూంటావు, అతీన్ని దేని? చేతుల్లో ఆడించే అదృష్టం ఎవరికొస్తుంది చెప్పు; మళ్ళీ నెలాఖరుకల్లా జీతం చేతుల్లో కొస్తుంది కాపియక్ట్ వి కాబట్టి నీచేతికెవరూయివ్వఖర్లేదు నువ్వే తీసుకోవచ్చు. అదేమేమయితే సరిగ్గా ఫస్టు తారీఖయినా ప్రతినెలాఖచ్చితంగా అందుకోవేం, చూశావా నీకెన్ని సదుపాయాలున్నాయో మాకంటే అంటూ పెద్దగా లెక్చరిచ్చేటప్పటికి అవుననుకో, అయినా వెర్రి జేను డాలిరా! ఎప్పుడూ ఒకటేనా, మార్పురావాలి. ఏదోకొత్తదనం ఉండాలనిపిస్తుంది. అంటాడు. అయినా నాకనిపిస్తూంటుంది ప్రతివాడికి వాడు చేసే ఉద్యోగంతో ఎప్పుడూ సంతృప్తి సుఖం వున్నట్లు ఫీలవడేమోనని ప్రతివాడు చాలభాగం తన ఉద్యోగంలోని లోటుపాట్లను ఎంచుతూ కూర్చుంటాడు కాని సదుపాయాలను చూసుకొని సంతృప్తిపడడేమో అనిపిస్తూంటుంది ఎదటి వాడిఉద్యోగం వీడికిష్టం వీడివుద్యోగం వాడికిష్టం. పోనీ ఒకళ్ళ దొకళ్ళు మార్చుకొంటారా. అంటే అబ్బె! అప్పుడు మళ్ళీ వాళ్ళ ఉద్యోగాలే బాగుంటాయి. ఇలా ఒకళ్ళ ఉద్యోగం గూర్చి ఒకళ్ళఅభిప్రాయాలు చెప్పుకుంటూపోవడం హాబీ ఏమోఅనిపిస్తూంటుంది

"ఏంరా! రవీ యింకా స్కూలుకి టైమవుతదా! ఓహో? మధ్యాహ్నం షిఫ్టేమోగాదూ! ఇంకేఈరోజు దొరగా

[తరువాయి 14వ పుట]

(11వ పుట నుండి)

రైపోతాడు మెగా రవి" అంటూ పిలిచిన పిలుపుకి ఆలోచనలు అంతర్లీన్మై పోయాయి. ఇహంలోకి వచ్చాను. వాడు అప్పుడే నీటుగా డ్రెస్ వేసుకొని ఆఫీసు కెళ్తున్నట్లున్నాడు, రూమ్‌లోకి ప్రవేశించాడు. టైమెంతయిందిరా! అన్నాను సగాగ్గా అవునూ ఈరోజు టైముతో పనేముంది దొరగారికిఅంటూ చెప్పి పొడిచారు. వాడి చేతివాచి చూశాను. 10,15 అయింది. అబ్బో! వంట మొదలుపెట్టాలియింటే అనుకొంటూ పడకకుర్చీలోంచి లేచాను. పద్మనాభం సాయంత్రం కలుస్తానని చెప్పివెళ్ళిపోయాడు.

★ ★ ★

మేం వుండేది మరీ పల్లెటూరు కాదు. అలాఅని పట్నవాసంకాదు. రెండిటికీ మధ్యస్తంగా వుంటుంది. అయినా అక్కడ పట్నవాసంలో దొరికేటంత కాలక్షేపం దొరకదు. రెండో మూడో సినిమా హాళ్ళు, ఓచిన్న లైబ్రేరిలో తప్ప పెద్దగా చెప్పుకోదగ్గకాలక్షేపందొరకదు అంతగా కావాలంటే సాయంత్రం వూరు పొలాలగట్టుకో ఊరిసవార్లకో వెళ్ళి ప్రకృతి సౌందర్యాన్ని తిలకిస్తూ గడపాలి. ఒక్కొక్కసారి అనే వనిసికి కావలసినంత సంతృప్తిని, సంతోషాన్ని కలిగిస్తూంటాయి. ప్రకృతిలోని కొండలనీ, గుట్టలనీ, పచ్చని పొలాలని, ఆకాశంలో సూర్యాస్తమయాన్ని గమనిస్తూ, అదృశ్యాన్ని వర్ణించుకొంటూ, అందులోని అనందాన్ని అనభవిస్తూ కూర్చొంటే ఇలాఎన్నిరోజులైనా అక్కడే గడిపివేయాలనిపిస్తుంది, కానీ మళ్ళీ తరవాతి కార్యక్రమల జ్ఞాపకులు ఊహాలోకాలను చిందరవందర చేస్తూంటాయి. అప్పుడు నిజంగా ఒకేసిరావేస్తుంది సరిగ్గా అలాగేఅయింది. 6 గం॥కల్లా వచ్చి" ఓగారలు ఊరవతలి కొండమీద ఓ గంటగడిపామో లేదో, మీదృష్టిని చీకటి ఆక్రమించుకొని ఏమీ కనబడకుండాచేయసాగింది. లాభం లేదనుకొని యింటిదారిపట్టాము.

★ ★ ★

రోజులు గడుస్తూపోతున్నాయి మేమిద్దరం స్నేహ మాధుర్యాన్ని అనుభవిస్తూపోతున్నాది. ఒక్కసారి మిమ్మల్ని చూసి ఈర్ష్యపడిన నామమాత్రపు మిత్రులుకూడ లేకపోలేదు. గాఢంగా పెనవేసుకొని పోతున్న మా స్నేహాలలో ఓరోజు విడిపోయి ఓత్నిదూరంగా పోతుందని అనుకోలేదు. అనుకోనిదే జరిగింది. ఓరోజు పద్మనాభం తనకు హైద్రాబాద్ ట్రాన్స్ఫర్ అయిందనిఅడుగులాంటి వార్త పట్టుకొచ్చాడు. ఓవిధంగా అతనికి సాకు సంతోషకరమైనవార్తయినా, మరోవిధంగా మేమిద్దరం బాహ్యంగా దూరంఅయిపోతున్నామని, మా స్నేహాలత వెడల్పాయిపోతోందని, చాలబాధపడ్డాం యిద్దరం, అయినా ఆంతర్యంగా మా స్నేహం పట్టుగడల కూడదని నిర్ణయించుకొన్నాం. చాల కొద్దిరోజుల్లోను పల్లెటూరువదలి పట్నవాసం వెళ్లిపోయాడు పద్మనాభం అదృష్టవంతుడని, వాళ్ళవూరికి వెళ్ళాడని ఆనందించినా, అష్టమిత్రుడు దూరం అయాడని ఫీలయ్యాను, ఉతరాలు వ్రాస్తుండమని ఒకొళ్ళకోకళ్ళు చెప్పుకొన్నాం, అశ్రద్ధో ఏమో కొన్నాళ్ల పాటు గడచి మళ్ళీఅగపోయాయి యిద్దరి మధ్య వుత్తరాలు.

ఓరోజు హఠాత్తుగా ఓ 'శుభలేఖ' అందుకొన్న ఎక్కడనుంచా అని కవరు విప్పిచూస్తే పద్మనాభానికి పెళ్ళి అని తేలింది. పెళ్ళికూతురు పేరు 'శోభ' అనివుంది. శుభం అనుకొన్నాను. పెళ్ళికివెళ్ళి వాణ్ణి పెళ్ళికొడుకుగా చూడాలనిపించింది. ఎందుకో సడన్‌గా జ్ఞాపకం వచ్చింది. యిదివరలో నాతో చెప్పిన వాడి కాబోయే భార్య అర్హతలు. వాడి వూహాలు. ఆశలు. ఆశయాలు ఎంతవరకు నెరవేరాయో చూడాలనిపించింది. ఆరోజు ఆలోచనలతో అసంపూర్తిగా నిద్రపోయాను.

★ ★ ★

"ఆప్తమిత్రులుగా అర్ధసంవత్సరం పైగా యిద్దరం కలిసి తిరిగి, మనస్సులు మమతలతో నింపుకొన్నాం. మరి గత రెండేళ్ళుగా యిద్దరిమధ్య ఉత్తరాలు లేకపోయినా కనీసం స్మృతిపథంలైనా మెదులుతున్నామని యిద్దరం అనుకొందాం. జహుశా; నన్ను మరిచిపోతాడనే అనుకోంటున్నాను. నాపెళ్ళికి శుభలేఖపంపినా శుభకార్యానికి రాలేదు. కారణం అనివార్య పరిస్థితివల్ల అన్నావు. మరి యిన్నాళ్ళు యింకా ఆ పరిస్థితులు కొనసాగుతూనే వున్నాయన్న నామీద మనస్నేహం మీద నీకామాత్రం విలువవున్నా వచ్చే రెండో శనివారం. ఆదివారం మీకు శెలవులున్నాయి కాబట్టి ఓ సారివచ్చి వెళ్తే బాగుంటుంది—నీ అభిప్రాయంతో జవాబువ్రాయి.

ఇట్లు
పద్మనాభం

(సశేషం)

# అది ఆదర్శం ఇది ఇలా!

— రాధాయి

[గత సంచిక తరువాయి]

ఉత్తరం చదువుకొన్న నేను ఏమీ ఆలోచించలేక సంధిగ్ధావస్థలో పడ్డాను మళ్ళీ తీరుకొని యింత అప్యాయంగా వ్రాసినందుకైన వెళ్ళకపోతే బాగుండదని అయినా ఎన్నాళ్ళనుంచో వాళ్ళ సంసారాన్ని చూడాలనుకొంటున్నాను కాబట్టి తప్పకుండా వస్తున్నానని వాడికి ఉత్తరం వ్రాసి పోస్టుచేశాను.

★ ★ ★

అనుకొన్నట్లుగా రెండో శనివారం పొద్దున్నే బయలుదేరి తిన్నగా హైద్రాబాదు బస్సులో హైద్రాబాదు 3 గం॥కి చేరుకొన్నాను. అంతకుముందు హైద్రాబాదు బాగా పరిచయమవడంచేత తేలిగ్గానే నల్లకుంటలోని వాళ్లిల్లు గుర్తుపట్టగలిగాను వెళ్ళగానే పద్మనాభమే ఎదురై నాకోసమే ఎదురుచూస్తున్నట్లు కనిపించాడు. వాళ్ళిల్లంతా చూపించాడు. మరీ పెద్దది కాకపోయి నా ప్లానుతో పదిలంగా కట్టిందవడంచేత పకడ్బందీగా తయారయి అన్ని సౌకర్యాలు కలిగివుంది. ఏవేవో కబుర్లు చెప్పుకొన్నాం చాలసేపటివరకూ మధ్యలో తన పెళ్ళిగొడవలుకూడ చెప్పాడు. తనభార్యను చూపించి పరిచయం చేస్తాడేమో అనుకొన్నా. కానీ అలాంటిదేమీ జరగకపోయేటప్పటికి నేనే ఉండబట్టలేక అడిగేశాను

"ఒరేపద్మనాభం మరి మా చెల్లెమ్మని చూపించావా" అని వాడు ఓసారి నావైపు వింతగా ఏమిటన్నట్లు చూశాడు. మళ్ళీ నేనే అర్థంకాలేదేమోనని" అదేరా నీ కళత్రం ఎన్నాళ్ళగానో ఊహించి, ఆగర్భవంతమైన ఆలోచనలను అనులుపరచి సంపాదించుకొంటానన్న నీ భార్యామణి ఏదిరా" అన్నాను వాడు కొంచెం వింతగా 'పెళ్ళాన్ని పిడికేందుకు చూపించాలి' అన్నట్లుగా చూసి మళ్ళీ అంతలోనే మొఖానికి నవ్వుపులుముకొని 'ఓహో అదా! ఏమిటో అనుకొన్నా కదరా! దానికేముంది, అప్పుడే వెళ్ళిపోతున్నావా ఏమిటి, యింకా వుంటావుగా చూద్దువుగానిలే' అన్నాడు వెంటనే మరో మాటల్లోకి దింపుతూ నాకెందుకు అడిగానా అని బాధనిపించింది.

ఏదో వాడు వల్లించిన ఆదర్శాలు ఎంతవరకు నిలబెట్టుకొన్నాడో— ఎంతవరకూ తగినభాగ్యను సంపాదించుకొన్నాడో చూచి సంతోషించాలనీ తప్పితే మరోభావంలేదు నా మనస్సులో. సాయంత్రం టిఫెన్, కాఫీ తీసుకొన్నాక అలా టాంక్ బండ్ వరకూ వెళ్ళివద్దామంటే సరేనన్నాను. చల్లగాలికి టాంక్ బండ్ గగ్గర నుంచుంటే మనస్సుకి చాల వుల్లాసంగానుంటుంది. బయల్దేరదామా ఆనేవరకూ తన శ్రీమతిని కూడా తీసుకొస్తున్నాడనుకొన్నా నేను వాడు ఒక్కడే రావడంతో కొంతగానే నేనే కోపగించుకొన్నాను "వాడి పెళ్ళాన్ని చూపించడానికి నేనేమన్నా తగనివాణ్ణా, అత్యంత సన్నిహితుడైన స్నేహితుణ్ణికదా! అయినా వాడిభార్య నేను చూడకూడనంత అందంగా వుంటుందా నిజంగా! అయినా ఎంతగగ్గరి మిత్రుడైనా తనకి కొత్తగా వచ్చిన పెళ్ళాన్ని చూపించడానికి, తన మిత్రుడికి పరిచయం చెయ్యడానికి మన భారతీయుడెవడికీ సాహసంలేదేమో" అని పించి మళ్ళీ" ఒకవేళ నేనే ఆపరిస్థితుల్లో వుంటే యిలాగే చేసేవాణ్ణెమో' అనుకొన్నాఅయినా ఏదోవిధంగా, ఎప్పుడో ఒకప్పుడు చూపకుండా వుండడు కదా

మర్నాడు ప్రొద్దున్నే కాలకృత్యాలు తీర్చుకొని పెరట్లోంచి వస్తూంటే ఓయువతి అటుగాపోతూ కనబడింది వాళ్ళిట్లోనే గబుక్కున దృష్టి అటునుంచి త్రిప్పుకొన్నాను కొత్త పెళ్ళికూతురిలా కనపడుతూంది. బహుశా ఆమె నా ప్రియమిత్రుడి భార్యయేమో అనుకొన్నా అయినా పరీక్షగా చూడనందున నా మిత్రుడి ఊహలకు ఆశయాలకు సరిపోయిందో లేదో అంచనా వేయలేకపోయాను కొద్దిసేపట్లో పద్మనాభం గదిలోకివచ్చి "ఏరా రాత్రి బాగా నిద్రపట్టిందా!" అని పలకరించడంతో మళ్ళీ మామూలు పరిస్థితిలోకి వచ్చి' బాగానే పట్టింది" అన్నాను అంతలోనే మేము కూర్చునగది గుమ్మందగ్గరికి కాఫీట్రేతో ఎవరోవచ్చిన అలికిడైతే యిద్దరిదృష్టిఅటువైపుపడింది. ఇందాక చూచిన ఆమే అనుకొన్నాను వెంటనే పద్మనాభం ఆమె వద్దకు వెళ్లి కాఫీట్రే అందుకొంటూ 'ఈమేరా నా భార్య శుభ' అంటూ పరిచయంచేసాడు ఆమె గుమ్మంలోంచి నమస్కారం పెట్టి వెళ్లిపోయింది లోపలికి అప్పుడే ఆమెని పరీక్షగా చూడ్డం. మరీ ఆనాడు తన మిత్రుడు ఊహించినంత అందంగా లేదనిపించింది నాకైతే కనీసం సినిమాస్టార్ల

తరువాయి 16వ పుట

(7వ పుట నుండి)

తో పోల్చిచూస్తే హేమమాలిని. చంద్రకళల్లాగా కూడా అనిపించలేదు. సర్వసాధారణంగా వాడికి తగ్గట్లే చామనఛాయగా వాడంత సన్నగా కాకుండా ఫరవాలేదన్నట్లుగావుంది. అందం విషయంలో వాడు బోల్తాకొట్టాడనే అనుకొన్నా. వాణ్ణి మిగతా విషయాలు వాడిదివరకు నాతో అన్నట్లుగా ఆచరించాడా అని తెలుసుకొందామని అడిగితే "ఒరే రవీ మనం అనుకొన్నవన్నీ అనుకొన్నట్లే జరిగితే యింకేంరా! నేను ఆనాడు నీతో నీక్కాబోయే భార్య ఎలాగుండాలి అని, నీ దగ్గిర చెప్పిన విషయాలన్నీ ఆచరణలో పెట్టడం కష్టం అయిందిరా. నేను చెప్పినట్లు నా క్కాబోయే పెళ్ళి కూతురితో ముందస్తుగా మాట్లాడుతానంటే ఎవరు వప్పుకొంటారురా? యింక గుణం విషయంలో అన్ని గుణాలు, మనం కొన్నాళ్ళు సంసారంచేస్తేనే కానీ తెలుసుకోడం కష్టంకదురా! అన్నాడు. నేను అప్పుడే అనుకొన్నవాడు అనాడు చెప్పినవన్నీ మాటల్లోనే కానీ చేతల్లో కష్టంఅని. అలాంటప్పుడు 'ఆదర్శాలను వల్లించడం ఎందుకు? పెద్దపదో చేసేస్తామంటూ ప్రగల్భాలు పలకడమెందుకు అనిపించింది. మళ్ళీ కొంచేం సేపయ్యాక వాడు "అయినా మనకి ఈరోజుల్లో కావలసింది ప్రపంచంలో డబ్బుని మించి ఏముందిరా! నాకు ఆరువేల కట్నం యిచ్చారు, బ్యాంకుఉద్యోగినికదాని; అలాంటప్పుడు యింకేం కావాలి" అన్నాడు గర్వంగా, నాకు నిజంగా వాడిమీద అసహ్యం, కోపం వచ్చాయి. అయితే డబ్బు మోహంలోపడి వాడు వల్లించిన ఆదర్శాలను అమడ దూరంగా నెట్టివేసాడన్నమాట. మరి ఆమె సద్గుణవంతు రాలేకావచ్చు గాక! అతన్ని ఎంతవరకూ సుఖపెడుతుందో అనుకొన్నాను. ఆ రోజు సాయంత్రమే వాడిదగ్గర మామూలుగానే సెలవు తీసుకొని బస్సెక్కాను వాడు సర్వదా సుఖపడాలని ఆకాంక్షిస్తూ.

మాటల్లో అడిగాడువాడు 'మరి నీ పెళ్ళెప్పుడురా' అని నేను నవ్వి ఊరుకొన్నాను.. వాడ్ని చూస్తూ అనుకొన్నాను. "జరగవలసిన కథ గురించి ఆదర్శాలతో, అందంగా అల్లుకొని, వర్తమానంలో ఆచరణలోకి వచ్చేటప్పటికి మరిచిపోయినందుకు, 'అది ఆదర్శం ఇది ఇలాగా జరిగిన కథచూసాక, ఇంకనూజరగవలసినకథగూర్చి ఆలోచించక పోవడమే మంచిదను' కొన్నాను. ఇదేనేమో 'ఆదర్శంలోని అంతర్యం' అనుకొన్నా మళ్ళీ.

బస్సు కుదుపుతో వళ్ళుకూడా కదిలి, తెలివిగా మా పద్మనాభంతో చెయ్యికలిపి, టా! టా! చెప్పాను. బస్సు క్రమంగా వేగంపుంజుకొంది.

---

## NOTICE

BEFORE THE HOUNORABELE COURT OE THE DISTRICT MUNSIF VIJAYANAGARAM.

O. S. No 209 of 1966
E. P. No. 265 of 1971

Bismillakhan
—Decree Holder

G. Kama Sastri
—Judgment Debtor

To
Sri G. Kama Sastri
S/o Kamayya
Accountant
Electricity Revenue Office
C/o M. S. 28, Malakpeta Colony, Hyderabad-36.

### Order 21 Rule 22 Notice Publication.

1966 వ సంవత్సరపు OS 290 నెంబరు వ్యాజ్యములోని డిక్రీని అమలు నెరవేర్చుటకు గాను ఈ కోర్టుకు మనవి చేసుకొని వున్నందున ఎందుకు అమలు నెరవేర్చుటకు వుత్తరవు యివ్వకూడదో ఆకారణము చూపుటకు నీవు 24-6-72 తేదీని ఉదయం 11 గంటలకు యీ కోర్టుకు హాజరయి చెప్పుకోవలెను. అట్లు తప్పిన ఎడల నీపరోక్షమందు సదరు విషయము విమర్శించి తీర్మానింతురని తెలుసుకోవలెను,

G. V. Subba Rao
Advocate for D. H.


# ధాతుపుష్టి

కల్గించి, శీఘ్రస్కలనం, మూత్రంలోను, నిద్రలోను వీర్యంపోవుట ఆపి మంచి ఆనందం కలిగించుటకు మకరధ్వజం కలిసినమాత్రలు — పాలతో సేవించే రాజౌషధము పథ్యంలేదు

10 రోజులకు రూ. 12లు
పైకం పంపాలి.

## డాక్టర్ రత్నం సన్స్

(ESTD 1904)
మలకపేట బిల్డింగ్సు,
ఆజంపూరా మార్కెట్ వద్ద,
హైదరాబాద్-36 ఆంధ్రప్రదేశ్.